

ఏటూరునాగారం : ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



తాడ్వాయి : నాగజ్యోతి గెలుపు కోరుతూ ప్రచారం చేస్తున్న నాయకులు

# వాడ వాడలా ముమ్మర ప్రచారం

- ఇంటింటికీ వెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు
- అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరణ
- నాగజ్యోతి గెలిపించాలని అభ్యర్థన

ములుగు రూరల్, నవంబర్ 13 : బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం జోరందుకున్నది. శ్రేణులు వాడవాడలా తిరుగుతూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తున్నారు. ఇందులో భాగంగా మండలంలోని మహ్మద్‌గౌస్ పల్లిలో సోమవారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతిని గెలిపించేందుకు ప్రజలు కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. మాజీ సర్పంచ్, సీనియర్ నాయకుడు పాలెపు శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఎంపీటీసీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముందుగా గ్రామంలోని బొడ్రాయి, హనుమాన్ గుడి, పోచ్చమ్మ తల్లి గుడుల వద్ద 101 కొబ్బరి కాయలు కొట్టారు. అలాగే ముస్లింలతో నాగజ్యోతి పేరుపై దువా చేశారు. అనంతరం చర్చిలో ప్రార్థన చేయించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ పేద కుటుంబానికి చెందిన నాగజ్యోతిని ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సూరపు యువరాజు, ఉప్పుల రవి, గుర్రాల కరుణా కృష్ణారెడ్డి, పసుల కార్తీక్, బైరబోయిన మౌనికా రాజు, జన్నారపు అశోక్, ఇరువాల యుగంధర్, పాలెంద్ర చంద్రాచారి, బుచ్చయ్య, ఎక్కటి నర్సింహారెడ్డి, చింతనిప్పుల రఘు, రాజన్న, బొల్లం భిక్షపతి, రఘు, అరికిళ్ల సమ్మయ్య, మార్త రవి, శంకర్, బాషిడి వంశీ, రొట్టె రఘు, మహ్మద్ రఫీ, ఇబ్రహీం, కమాలుద్దీన్, మైస బుచ్చయ్య, తిక్క అంగయ్య, జన్నారపు పోచయ్య, పసుల పవణ్‌కల్యాణ్, పక్కల గోపి, సిరంశెట్టి రాజు, తిక్క శంకర్, కడివెండి బ్రహ్మాచారి, పుట్ట బుచ్య, జన్ను రమేశ్, వక్కల శ్రీను, వజ్జిరి మురళి, మంద లింగయ్య, రొట్టె పోచయ్య, బండారి సాంబయ్య, మొట్ల రాజు, పసరగొండ రవి, లాడె లింగరావు, ఆకుల రఘు, రాజేందర్, నర్సయ్య, అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

**ఏటూరునాగారంలో..**

ఏటూరునాగారం : మండల కేంద్రంలోని నందమూరి నగర్, మూడు, ఆరు, ఏడవ వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేపట్టారు. మ్యానిఫెస్టోలో ప్రకటించిన సంక్షేమ పథకాలు అమలు చేయడంలో కేసీఆర్ ముందుంటారన్నారు. రాష్ట్రంలో అత్యధిక సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందుతున్నాయని ఓటర్లకు వివరించారు. బడే నాగజ్యోతిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ, ఎంపీపీ అంతటి విజయ, మండలాధ్యక్షుడు గడదాసు సునీల్ కుమార్, నాయకులు తుమ్మ మల్లారెడ్డి, అంతటి నాగరాజు, ఖాజాపాషా, జాడి భోజారావు, కుమ్మరి చంద్రబాబు, యాకయ్య, గండపెల్లి నర్సయ్య, కావిరి సమ్మయ్య, ముంజ రాజేందర్, కొండాయి చిన్ని, సప్పిడి వెంకట్రాంనర్సయ్య, కాత యాదగిరి, బాబా, కావిరి సమ్మయ్య, వావిలాల ముత్తయ్య, మందపల్లి చంద్రయ్య, మామిడి నర్సింహారావు, దేపాక మల్లమ్మ, రాంనర్సయ్య పాల్గొన్నారు.



ములుగు రూరల్ : మహ్మద్‌గౌస్‌పల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**తాడ్వాయిలో..**


తాడ్వాయి : రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలని జిల్లా బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులు కోరారు. బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతికి ఓటు వేసి గెలిపించాలని కోరుతూ సోమవారం మండలంలోని పలు గొత్తికోయగూడేల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందన్నారు. జిల్లా ప్రజలు బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో విష్ణువర్ధన్, మేతె రాజు, సదర్‌లాల్, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

**గోవిందరావుపేటలో..**

గోవిందరావుపేట : బీఆర్ఎస్ ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపు ఖాయమని, ప్రజలు స్వాగతిస్తున్నారని ఎంపీపీ సూడి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని మొట్లగూడెం, టమమంచ గ్రామాలకు చెందిన పలువురు యువకులు, మహిళలు బీఆర్ఎస్‌లో చేరగా వారికి మండలాధ్యక్షుడు సూరపనేని సాయికుమార్, సమన్వయ కమిటీ సభ్యుడు బూర సురేందర్‌గౌడ్‌తో కలిసి ఆయన గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రతి కార్యకర్త కష్టపడి పని చేసి నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నర్సింహనాయక్, జడ్పీటీసీ స్వరూప, శ్రీనివాసాచారి, సురేశ్, పృథ్వీరాజ్, మురళి, లక్ష్మణ్, సమ్మయ్య పాల్గొన్నారు.

**వెంకటాపూర్‌లో..**

వెంకటాపూర్ : ప్రతిపక్షాల అసత్య వాగ్దానాలను, ఆరోపణలను ప్రజలు నమ్మరని బీఆర్ఎస్ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కోగిల మహేశ్ అన్నారు. ఆది, సోమవారాల్లో మండలంలోని రామంజాపూర్, ఇంచెంచెరువుపల్లి గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతిని ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. రాష్ట్రంలో రాబోయేది కేసీఆర్ ప్రభుత్వమే అని, ప్రజలు ఆలోచించి బీఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు. కాంగ్రెస్, బీజేపీకి పొరపాటున కూడా ఓటు వేయొద్దని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు కామ అశోక్, నరేంద్రాచారి, సుధాకర్, శరత్, ప్రశాంత్, రాకేశ్, శ్రావణ్, గోపీకృష్ణ, రాజు, రాహుల్, శ్యామ్, రాజేశ్, పరమేశ్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



గోవిందరావుపేట : పార్టీలో చేరిన యువకులతో ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి



వెంకటాపూర్ : ప్రచారం చేస్తున్న జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు మహేశ్



స్క్రూటీని చేస్తున్న ఆర్వో అంకిత్, పరిశీలకుడు వాగీష్ తదితరులు

# పూర్తయిన స్క్రూటీని

- 16 మంది నామినేషన్ల ఆమోదం .. రెండు తిరస్కరణ
- రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో ప్రక్రియ
- 15 వరకు ఉపసంహరణకు గడువు

ములుగు, నవంబర్13 (నమస్తే తెలంగాణ) : ములుగు అసెంబ్లీ నియోజకవర్గ నామినేషన్ల స్క్రూటినీ సోమవారం పూర్తయ్యింది. ఉదయం రిటర్నింగ్ అధికారి అంకిత్‌తో పాటు ఎన్నికల వ్యయ పరిశీలకుడు వాగీష్‌కుమార్‌సింగ్, ఇతర అధికారులు రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో ప్రక్రియను కొనసాగించారు. ఈ నెల 3 నుంచి 10 వరకు నామినేషన్లు స్వీకరించగా, 18 మంది 29 సెట్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఇందులో 16 మంది అభ్యర్థుల నామినేషన్లను ఆమోదించిన ఎన్నికల అధికారులు రెండింటిని తిరస్కరించారు. వీరిలో స్వతంత్ర అభ్యర్థులు పాయం తులసీదేవి, బంగారి యశ్వంత్‌కుమార్ ఉన్నారు. నియోజకవర్గానికి చెందిన 10 మంది ఓటర్లు వీరిని బలపర్చని కారణంగా తిరస్కరించినట్లు అధికారులు తెలిపారు. ఆమోదించిన నామినేషన్లలో జాతీయ పార్టీలకు చెందిన నలుగురు అభ్యర్థులు, ప్రాంతీయ పార్టీలకు చెందిన ముగ్గురు అభ్యర్థులు, తొమ్మిది మంది స్వతంత్ర అభ్యర్థులు ఉన్నారు. జాతీయ పార్టీలైన బీఆర్ఎస్ నుంచి బడే నాగజ్యోతి, కాంగ్రెస్ నుంచి ధనసరి అనసూయ (సీతక్క), బీజేపీ నుంచి అజ్మీరా ప్రహ్లాద్, బీఎస్పీ నుంచి భూక్యా జంపన్న, ప్రాంతీయ పార్టీలైన ఎంసీపీఐ నుంచి నూనావత్ చంద్రునాయక్, ధర్మసమాజ్ పార్టీ నుంచి మల్యాల మనోహర్, గోండువాన దండకారణ్యం పార్టీ నుంచి వజ్జ జ్యోతిబసు ఉన్నారు. అలాగే స్వతంత్ర అభ్యర్థులు ఆంగోత్ తారక్, కాకుల సమ్మయ్య, పోరిక పోమానాయక్, బడే విద్యాసాగర్, బంగారి నరేశ్, భూక్యా అమర్‌సింగ్, మడే పూర్ణిమ, మద్దిల వెంకటేశ్వర్లు, వజ్జ సమ్మక్క నామినేషన్లు ఆమోదించారు. ఈ నెల 15 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉండగా, ఆ రోజు సాయంత్రం బరిలో ఉన్న అభ్యర్థులు ఎవరనేది తెలియనుంది. స్క్రూటినీలో బీఆర్ఎస్ నుంచి రెడ్కో చైర్మన్ ఏరువ సతీష్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవింద్‌నాయక్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అశోక్, ఇతర నాయకులు, స్వతంత్ర అభ్యర్థులు పాల్గొన్నారు.



మొద్దులగూడెంలో చేపట్టిన ఫ్లాగ్ మార్చ్‌లో పాల్గొన్న సీఐ శంకర్

## ఓటు హక్కును వినియోగించుకోవాలి

గోవిందరావుపేట, నవంబర్ 13 : ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పస్రా సీఐ శంకర్ సూచించారు. మండలంలోని మొద్దలగూడెం, లక్ష్మీపురం గ్రామాల్లో సోమవారం సాయంత్రం సీఆర్పీఎఫ్, సివిల్ పోలీసులతో కలిసి ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో ఎలాంటి ఆందోళనకు గురి కాకుండా స్వేచ్ఛగా ఓటు వేయాలని, గ్రామాల్లోకి ఎవరైనా అపరిచితులు వస్తే వెంటనే సమాచారం అందించాలన్నారు. మండలంలో పోలింగ్ ప్రశాంతకు పోలీసు శాఖ పరంగా తగిన చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

# నాగజ్యోతి గెలుపు కోసం శ్రమించాలి

ఏటూరునాగారం, నవంబర్ 13 : ప్రతి కార్యకర్త బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపు కోసం శ్రమించాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు గడదాసు సునీల్ కుమార్ కోరారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సమన్వయ కర్తలు, గ్రామ కమిటీ అధ్యక్షులు, బూత్, క్లస్టర్ ఇన్‌చార్జిలతో సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బడే నాగజ్యోతిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. భవిష్యత్ ప్రణాళిక, రోజువారీ కార్యక్రమాలు, ఓటర్లను ఏవిధంగా ఆకర్షించాలి అనే అంశాలపై సుధీర్ఘంగా చర్చించారు. బూత్‌ల వారీగా నిర్వహించే ప్రచారంలో సంక్షేమ పథకాలతో పాటు మ్యానిఫెస్టోను ఓటర్లకు వివరించాలన్నారు. సమావేశంలో కూనూరు అశోక్, అంతటి విజయ, ఈసం రామ్మూర్తి, కోట నర్సింహులు, జాడి లక్ష్మీనారాయణ, సర్దార్ పాషా, అల్లి సుమలత, అల్లి శ్రీను, అంతటి నాగరాజు, మల్లెల మూర్తి, ఈసం స్వరూప, వెంకట్రాంనర్సయ్య, ఎగ్గడి కోటయ్య, బోడ శంకర్, గద్దల జయకృష్ణ, వావిలాల మోహన్, కుర్మ శ్రీనివాస్, వావిలాల ముత్తయ్య, కొయ్యల నర్సింహులు, గారె ఆనంద్, తూరం పద్మ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సునీల్ కుమార్

# క్రషర్ ప్రమాదంలో ఇద్దరి మృతి

- పనులు చేస్తుండగా ఘటన.. సబ్ కాంట్రాక్టర్‌పై కేసు

ములుగు రూరల్, నవంబర్13 : ఇద్దరు కార్మికులు స్టోన్ క్రషర్‌లో బండరాళ్లు మీదపడి మృతి చెందారు. ములుగు మండలం మహ్మద్‌గౌస్‌పల్లిలో ఆదివారం ఈ ఘటన చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. బీహార్ రాష్ట్రం బక్సర్ జిల్లా నైనిజార్ గ్రామానికి చెందిన రామేశ్వర్ (31), ఒడిశా రాష్ట్రం రాయ్‌గఢ్ జిల్లా బంకంబా గ్రామానికి చెందిన జట్టు మహిజి(30) సైయాద్రి క్రషర్‌లో ఎక్స్‌కవేటర్ డ్రైవర్లు గా పని చేస్తున్నారు. 200 మీటర్ల ఎత్తుకు వెళ్లి బండ రాళ్లను తొలగిస్తుండగా అదుపు తప్పి ఎక్స్‌కవేటర్‌తో సహా కింద పడిపోయారు. భారీ బండరాళ్లు ఎక్స్‌కవేటర్‌పై పడడంతో రామేశ్వర్, మహిజి అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులు ఘటన స్థలానికి వచ్చి పరిశీలించారు. వారి మృతదేహాలను మరో జేసీబీతో 3 గంటల పాటు శ్రమించి వెలికితీశారు. పోస్టుమార్టం కోసం ములుగు ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతదేహాలను సోమవారం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. స్టోన్ క్రషర్ సూపర్‌వైజర్ ఫిర్యాదుతో సబ్ కాంట్రాక్టర్ సత్యేశ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకటేశ్వర్ తెలిపారు.

**లోపించిన అధికారుల పర్యవేక్షణ**

క్రషర్లు, మైనింగ్ కేంద్రాలపై సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపించడం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నట్లు స్థానికులు ఆరోపించారు. క్రషర్‌లో చేపట్టే పనులపై ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని కోరారు.